# తొలిచూపు

ముళ్లపూడి నరసరాజు

అతను వచ్చాడంటే ఆమె అపరిమిత ఆనందజలధిలో మునిగితేలుతుంది. అతనంటే, ఆమె సర్వనాళులు చెప్పలేని వుద్దీపనతో వుబికి పరవశమనే బావుటాక్రీనీడలో దాగుడుమూత లాడుతుంది. ఆమెనుగురించి అతను అనేక బాధ లనుభవించాడు, అనుభవిస్తున్నాడు కూడాను.

వారల తొలిచూపులో మిళితమైన నేత్రద్వయంబులు నైతికదృష్ట్యా వూహాప్రపంచమున ఒక్కనిమిషంబు నిండు మనస్సులకు కట్టులు విప్పి నిర్విచార నిశ్చల సుఖమయ మార్గములకు దారులు తీసినయ్.

అతనెవరో తానెవరో అన్న జిజ్ఞాసకి కూడా స్థానం కానక, ఆ తొలిచూపులోనే తనివితీర చూద్దామనే తలంపులు తమంతట తామే విద్యుచ్ఛక్తిలా వూయెడదలను గిజగిజ లాడించినవి.

ఆ తొలిచూపులోనే తామెన్నడూ పొందని అందని ఆనందముతో, వారి సుందరవదనములు సుశోభితమై చిఱునవ్వులతో సింగారించుకొనిరి.

కుర్చీలో వచ్చి కూర్చొని సన్నని కోమలకంఠంతో తీయతీయని కూనిరాగాలు దొర్లుతుంటే అమితమగు ఆనంద ప్రకృతికి చెలికాండ్రు కాగలిగారు.

తెలుసుకోవాలన్న విచక్షణకు తావులేక చూపులోనే వారి భవిష్యజ్జీవిత పరమ రహస్యమును పరాకున బడవేయక పరమాత్మృతతో పరిమితికోసము ప్రాకులాడక ప్రపంచమునందలి ప్రేమరహస్యసౌధమును ప్రియమారగా అధిరోహిద్దామనే ఆశతో ఆక్షణమే వారి అనాఘ్రాత సుపుష్పములు, అప్పుడే మందహాసముతో వీడాయ్!

కమనీయచంద్రికలను వెదజల్లే వెన్నెల రాత్రులలో పరుగిడేవాకలలా వారి హృదయఝురులు వూపిరాడనీక వుధృవించి చెలియలగట్టుకి చెలపలుసాపుజేయుచున్నయ్.

ఆ తొలిచూపులోనే పరిచయకాలరథంలో పరవశమైన మేనులతో ప్రప్రథమంగా, పాదద్వయాల్ని ప్రవేశపెట్టారు.

అది మొదలా యిరువురి హృదయంబులు అమితమయచెల్మికి వారి హృదయక్షేత్రములో బీజములు నాటినయ్!

'మనసుంటే మార్గములేదా' అన్నట్లు ఎవరెన్ని చెప్పినా, ఎంత అడ్డు అపులుచేసినా, లోకము తమ విషయమై, చాడీలను చెప్పుకుంటున్నా, మాననీయమగు మానవజన్మను మహానందమును మరుగుపర్చక, చూపులతోనే గాక మాటలతోగూడ మామూలుగావుండి మహానందమనుభవిస్తున్నారు.

వారిద్దరునూ చూసిన మాత్రాన చకితచిత్తులై, తామెవరో, ఎక్కడవున్నదీ తెలీక, తమతమ వుద్బోధిత అంతఃకరణకు దాసోహంజేసి దారితెలియని డొంకలలో పడిన పిట్టలులా పడిపోయారు. అదీ విచక్షణచేయని వింతప్రేమ! భవిష్యత్తేమి కానున్నదో, ఏమి జరుగునో తెలీదా యిరువురి అంతఃకరణములకు.

వారి నిండు యౌవన పటుత్వమార్గమునే గమనించితిరి కాని! గతా గతములు నిర్ణయించక కలసిన వూయెడదలు చూసిన మాత్రాన ప్రేమించుకోవాలా! ఇరువురున్నూ ఒకరికి లేకపోయినా, యింకొకరికైనా వుండదా తామేమి చేస్తున్నదీ! వెర్రిలోకం దారివేరు.

నవ యౌవన ప్రకృతిలో తూగులాడుతూన్న స్త్రీపురుషులు చూసీ చూడ్డంతోనే విమర్శన పొడముతుందా!

విమర్శనకు తావులేదు! ఆనంధదేవతకి ఆహ్వానముంటుంది! ఆలోచనకు తావుండదు! ఆత్మతృప్తికి మార్గముంటుంది!

ఆ తొలిచూపులోనే వారివారి భావాలు వారివారి హృదయఫలకంలో ప్రతిమ తేర్పరుచుకుంటారా 'క్షణంలో.' వారి సుఖమయ జీవిత సంసారనౌకకు ప్రియాప్రేయసీలుగా కావడానికి చూపులే ప్రాతిపదికలు.

ఆ తొలిచూపులోనే సర్వాధికారములు మాకున్నవి. మనకు మనమే ప్రేమించి పెళ్ళిచేసుకోగలము. అనే నిశ్చయప్రవచనాల్ని తొలిచూపుల్లోనే వ్యక్తపరిచాంస్.